

విక్రమ్ ల్యాండర్ నుంచి బయటికొస్తున్న 'ప్రజ్ఞాన్' రోవర్

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# జయహో ఇస్రో

**చంద్రయాన్-3 ప్రయోగ విజయంతో సరికొత్త చరిత్ర**
**విక్రమ్ ల్యాండర్ పనితీరు భేష్**
**అప్పట్లో క్రాష్ ల్యాండింగ్..**
**ఇప్పుడు హ్యాపీ ఎండింగ్**
**శ్రీహరికోటలో సంబరాలు**
**విశ్రాంత శాస్త్రవేత్తలూ హు'షార్'**





శ్రీహరికోట (తడ), ఆగస్టు 23 ప్రభాతవార్త

అంతరిక్షంలో భారత కీర్తిపతాక మరోసారి రెపరెపలాడింది. అగ్ర రాజ్యాలకు అందని ద్రాక్షలా మిగిలిన చంద్రుని దక్షిణ ధ్రువంపై మన చంద్ర యాన్-3లోని విక్రమ్ ల్యాండర్ బుధవారం సాయంత్రం కాలుమోపింది. ఈ విజయం ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రపంచ వ్యాప్త కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టింది. అయితే ఇది ఒక్కరోజు శ్రమ కాదు. 15 సంవత్సరాల కఠోర శ్రమ. ముచ్చటగా మూడోసారి మాత్రమే చంద్ర యాన్-3 నూరుశాతం విజయవంతమైంది. 2008 అక్టోబర్ 22న పిఎస్ఎల్వి సి-11 రాకెట్ ద్వారా చంద్రయాన్-1ను ప్రయోగించారు. దానికి అయిన ఖర్చు 386 కోట్లు. 1380 కిలోల బరువు ఉన్న చంద్రయాన్-1 ప్రయోగం విజయవంతం అయ్యింది కానీ 312 రోజుల తర్వాత ఇస్రోతో దాని సంబంధాలు తెగిపోయాయి. అప్పట్లో చంద్రునిపై నీటి జాడలు ఉన్నట్లు చంద్రయాన్-1 గుర్తించింది. మూన్ ఇంప్లాక్ట్ ప్రోబ్ అనే పరికరం చంద్రుని చేరింది. ఇస్రో ఛైర్మన్‌గా ఆ ప్రయోగాన్ని జి. మాధవన్ నాయర్ పర్యవేక్షించారు. ఆ తర్వాత 11 సంవత్సరాల అనంతరం 2019 జూలై 22న జిఎస్ఎల్వి మార్క్3 ఎం1 రాకెట్ ద్వారా చంద్రయాన్-2ను ప్రయోగించారు. అప్పట్లో దానికి భారీగా ఖర్చుపెట్టారు. మొత్తం 978 కోట్లుగా తేల్చారు. ఆర్బిటర్ బరువు 2379 కిలోలైతే, విక్రమ్ ల్యాండర్ బరువు 1471 కిలోలుగా ఉంది. ప్రజ్ఞాన్ రోవర్ 27 కిలోలతో నిర్మించారు. అప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా కె.శివన్ వ్యవహరిస్తున్నారు. చంద్రయాన్-2లోని ఆర్బిటర్ ఇప్పటిదాకా పనిచేస్తోంది. అయితే అదే ఏడాది సెప్టెంబర్ 7న 48రోజుల ప్రయాణం తర్వాత చంద్రయాన్-2లోని విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోగా, హార్డ్ ల్యాండింగ్‌తో కనుమరుగైపోయింది. 2014లో మార్స్ మీద మంగళయాన్ ప్రయోగించారు. ఇది మొదటిసారి విజయవంతమై ప్రపంచ శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరిచింది. అయితే చంద్రునిపై పరిశోధనలు చేసి తీరాలని భారత్ చంద్రయాన్-3ని రూపొందించారు. ప్రస్తుత ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో చంద్రయాన్-2లోని పొరపాట్లు లేకుండా సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఉపగ్రహాన్ని తయారు చేసి జూలై 14న ఎల్‌విఎం3 ఎం4 రాకెట్ ద్వారా ప్రయోగించారు. దీనికి ఖర్చు రూ.615 కోట్లు మాత్రమే. 41వ రోజు చంద్రయాన్-3 ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి వేరుపడి ఉన్న విక్రమ్ ల్యాండర్ తనలోపల ఇముడ్చుకున్న రోవర్‌తో సహా చంద్రుని దక్షిణ ధ్రువంపై బుధవారం సాయంత్రం శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం క్షేమంగా దిగింది.





### దేశమంతా సంబరాలు

చంద్రయాన్-3 ప్రయోగ విజయంతో బుధవారం దేశ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు జేజేలు పలికారు. ఎన్నోవేల మంది విద్యార్థులు జయజయ ధ్వానాలతో సాఫ్ట్ ల్యాండింగ్ దృశ్యాలను వీక్షించారు. ప్రత్యేకించి భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలోనూ సంబరాలు మిన్నంటాయి. ఇకనకడి బ్రహ్మప్రకాష్‌హాలు, ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలలో ప్రత్యేకంగా షార్ ఉద్యోగులకు పెద్ద తెరలపై సాఫ్ట్ ల్యాండింగ్ దృశ్యాలు వీక్షించే అవకాశం కల్పించారు. శ్రీహరికోట సమీపంలోని అన్ని పల్లెలు, పట్టణాలలో బుధవారం సాయంత్రం టీవీలకు అతుక్కుపోయారు. సామాజిక మాధ్యమాలలోనూ ఈ దృశ్యాలు వీక్షించారు. ఇటీవల రష్యా ప్రయోగించిన లూనా-25 ఉపగ్రహం విఫలం చెందడంతో ఆ ప్రభావం మన చంద్రయాన్-3 మీద పడుతుందేమోనని అనేకమంది సందేహాలు ఉన్నాయి. వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ నమ్మకంగా విక్రమ్ ల్యాండర్ గతంలోలాగా క్రాష్ ల్యాండింగ్ కాకుండా హ్యాపీ ఎండింగ్ ఇచ్చింది. ఇదిలావుంటే శ్రీహరికోటలో పనిచేసిన విశ్రాంత శాస్త్రవేత్తలు, బుధవారం మొత్తం యమబిజీగా గడిపారు. వివిధ టెలివిజన్ ఛానళ్లు వీరి అభిప్రాయాల కోసం పోటీపడ్డాయి. ఎంతోమంది విశ్రాంత శాస్త్రవేత్తలు అత్యంత విలువైన సమాచారాన్ని, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా స్టుడియోలలోను, ఫోన్లలోను శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 గురించి అనేక వివరాలు సమగ్రంగా అందజేశారు. ఇక శ్రీహరికోటలో అతి త్వరలో జరగనున్న సూర్య పరిశోధనల కోసం ప్రయోగించే ఆదిత్య ఎల్1 గగన్‌యాన్ మానవ రహిత ప్రయోగాలపై శాస్త్రవేత్తలు దృష్టి కేంద్రీకరించారు.

## చంద్రయాన్ కోసం చండీహోమాలు

శ్రీకాళహస్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి సమీపంలోని శ్రీహరికోట స్పెస్ సెంటర్ నుంచి ప్రయోగించిన చంద్రయాన్3 విజయం కోసం బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ప్రత్యేంగా వేదపండితులచే చండీహోమాలను నిర్వహించారు. చంద్రయాన్ 3 ప్రయోగం ముందు కూడా ఇక్కడ పూజలు జరిపించారు. బుధవారం ఎలాంటి విఘ్నాలు లేకుండా ల్యాండింగ్ కావాలంటూ పూజలు జరిపించారు. షార్ ప్రయోగం విజయవంతం అయ్యేందుకు ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుడు అనుమతించాలని కోరుతూ హోమాలు జరిపించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రయాన్3 విజయవంతానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.150కోట్లు నిధులు కేటాయించిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విశ్వవ్యాప్త ఖ్యాతి కోసం నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిధులు కేటాయించారన్నారు. చండీ హోమాలను ఆలయ వేదపండితులు నిర్వహించారు.



## కాణిపాకంలో పూజలు

కాణిపాకం, ఆగస్టు 23 ప్రభాతవార్త:

చందమామపై పరిశోధనల కోసం ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావాలని స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు ఆధ్వర్యంలో బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. చంద్రయాన్-3 ప్రయోగంలో భాగంగా బుధవారం సాయంత్రం జరిగే సాఫ్ట్ ల్యాండింగ్ విజయవంతం కావాలని కోరుతూ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ జెండాకు పూజలు చేశారు. ఎమ్మెల్యే బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈపూజల్లో ఆలయ ఈఓ వెంకటేశు, స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతిసాగర్‌రెడ్డి. మాజీ ఎంపీపీ రవిప్రసాద్, ఆలయ ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు రవిచంద్రారెడ్డి, గోపీనాథన్, ఐరాల మండల టీచర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, మధులతో పాటు ఆలయ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు దేవస్థానం తరపున స్వామివారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.



## సీఎం సభను సమన్వయంగా విజయవంతం చేద్దాం: కలెక్టర్



హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు

నగరి, ఆగస్టు 23 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 28న విద్యాకానుక లాంఛనంగా ప్రారంభించడానికి నగరి పర్యటనకు రానున్ననేపథ్యంలో అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోమన్ పేర్కొన్నారు. బుధవారం జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా అధికారులు, స్థానిక అధికారులతో కలసి బహిరంగ సభ, ముఖ్యమంత్రి అరైవల్, డిపార్చర్‌లకు హెలిప్యాడ్ ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జిల్లా సమీక్షలోకలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆగమనం, తిరుగు ప్రయాణానికి సంబంధించి హెలిప్యాడ్ నిర్మాణం ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. హెలిప్యాడ్ నుంచి ముఖ్యమంత్రి రోడ్‌షోగా నగరిలోని టవర్‌క్లాక్, మున్సిపల్ ఆఫీసు మీదుగా సభా వేదికకు రానున్న సందర్భంగా దారి పొడవునా బ్యారీ కేడ్‌లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డిని ఆదేశించారు. సభా వేదిక వద్ద ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 3 నిర్మాణాలకు శంకుస్థాపనలు చేస్తారని అందుకు తగిన ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. లబ్ధిదారులతో గ్రూప్ ఫోటోకు సంబంధించి ఏర్పాట్లను డీఆర్‌డీఏ పీడీ తులసిని పర్యవేక్షించాలని తెలిపారు.

### గజ వాహనంపై ఊరేగుతున్న
## శ్రీధర్మరాజుల స్వామి, ద్రౌపదీదేవి

పుత్తూరురూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవ సందర్భంగా(తిరుణాళ్ల) స్వామి, అమ్మవార్లు గజ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతగా పుత్తూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఉత్సవం, గాండీవ సందోహం రాజసూయ యాగం ఈ కార్యక్రమానికి ఉభయదాతగా ఈశ్వరాపురం హరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే రాత్రి పాండవ దహనం కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఉభయదాతగా దేవస్థానం(కోవిల్ కార్ల ద్వారా) నిర్వహించారు. రాత్రి మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారిని అమ్మవారిని గజ వాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్, పాలక మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**న నేడు ఆలయంలో...**

ద్రౌపదీదేవి శ్రీశ్రీ ధర్మరాజస్వామి ధర్మరాజుల స్వామి వార్షికోత్సవ సందర్భంగా గురువారం ఉదయం 9 గంటలకు ఉత్సవం, సాయంత్రం 4 గంటలకు సైంధవ రథోత్సవం, తవణం పల్లకి ఉత్సవం అనంతరం రాత్రి, హంస వాహనం, సింహవాహనంపై ఊరేగింపు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

## ముగిసిన గంగమ్మ జాతర
### న భక్తులతో కిక్కిరిసిన రేణిగుంట



రేణిగుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త:

రేణిగుంటలో కొలువుతీరిన శ్రీశ్రీశ్రీ గంగమ్మజాతర చివరి రోజు బుధవారం వైభవంగా జరిగింది. ఆలయంలో గంగమ్మ తల్లికి విశేషంగా పూజలు, అభిషేకాలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రేణిగుంట పట్టణం కిక్కిరిసింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అందరికి గంగమ్మ జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ ధర్మకర్త కమిటీ ఛైర్మన్ సోలా మల్లికార్జున్‌రెడ్డి కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ జ్యోతినారాయణ, రావణన్, సదాశివరెడ్డి, తదితరులు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. బుధవారం వేకువజామున అమ్మవారి విశ్వరూప ప్రతిమను శూలం వద్ద ప్రతిష్టించారు. తండోపతండాలుగా భక్తులు అమ్మవారి విశ్వరూపాన్ని కన్నుల పండువగా దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు అమ్మవారికి కుంభాన్ని సమర్పించారు. అర్బన్ సీఐ సుబ్బారెడ్డి తమ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. మంగళవారం రాత్రి జబర్దస్త్ టీం బృందం వినోదిని, అప్పారావు ప్రదర్శించిన హాస్యవల్లరి పాటకచ్చేరి, నృత్య ప్రదర్శనలు అందరిని అలరించాయి. జాతర జయప్రదం చేసినందుకు అందరికి గుడి ఛైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## ద్రవిడ వర్సిటీలో సమస్యలపై త్రీమెన్ కమిటీ విచారణ

కుప్పం, ఆగస్టు 23 ప్రభాతవార్త

ద్రవిడ విశ్వవిద్యాలయంలో నెలకొన్న వివిధ సమస్యలపై నివేదిక రూపొందించేందుకు ప్రభుత్వం నియమించిన ఆచార్య ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి నేతృత్వంలోని త్రీమెన్ కమిటీ బుధవారం ద్రవిడ వర్సిటీకి చేరుకుంది. ఈసందర్భంగా వర్సిటీలోని వివిధ విభాగాలు, విద్యార్థులు, వర్సిటీలోని వసతులు, ఉద్యోగుల సమస్యలు, వర్సిటీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు తదితరాల గురించి వర్సిటీ ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. గురువారం సైతం త్రీమెన్ కమిటీ వర్సిటీలో విచారణ చేపట్టనుంది.

## సెప్టెంబర్ 10 లోగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పూర్తి చేయాలి
### -ఆలయ ఈఓ వెంకటేశు

కాణిపాకం, ఆగస్టు 23 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో జరుగనున్న స్వామివారి 2013 వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లును సెప్టెంబర్ 10 లోగా పూర్తి చేయాలని ఆలయ ఈఓ వెంకటేశు ఆలయ అధికారులకు సూచించారు. కాణిపాకం దేవస్థానంలో సెప్టెంబర్ 18 నుండి జరుగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమావేశం ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఆలయ అధికారులతో బుధవారం నిర్వహించారు. ఆలయ ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు రవీంద్రబాబు, విద్యాసాగ ర్‌రెడ్డి, హరి మాధవరెడ్డి, సూపరెండెం ట్‌లు రంగ స్వామి, రవి, ఏఈలు పాల్గొన్నారు.



## టంగుటూరి ప్రకాశం సేవలు మరువలేనివి
### కలెక్టర్ సగిలి షన్మోహన్



చిత్తూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త:

నిరుపేద కుటుంబంలో జన్మించి, దేశ స్వాతంత్ర్య సాధనలో ఆంగ్లేయులను ఎదురొడ్డి పోరాటాలు సాగించి, ఉమ్మడి మద్రాసు రాష్ట్రం, భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా టంగుటూరు ప్రకాశం పంతులు అందించిన సేవలు మరువలేనివని కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 151వ జయంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్‌లోని స్పందన మీటింగ్ హాలులో టంగుటూరు ప్రకాశం పంతులు చిత్రపటానికి కలెక్టర్ సగిలి షన్మోహన్, జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్‌లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రబ్బానీ భాషా, కలెక్టరేట్ ఎఓ కులశేఖర్, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి దేశం పరిస్థితి 'మేడి పండు'
### పార్టీ సర్వేల్లో పలు నిజాలు

శ్రీకాళహస్తి,ఆగస్టు 23 ప్రభాతవార్త

రాజకీయాలకు మాస్టర్‌లాంటి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాబోవు ఎన్నికలకు సంబంధించి సందడి చోటు చేసుకుంది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ విజయభేరి మోగిస్తుందని ఆ పార్టీ నాయకులు చెబుతుంటే ఉమ్మడి చిత్తూరుజిల్లాలో తెలుగుదేశం పార్టీకి శ్రీకాళహస్తి నియోజకవర్గం పెట్టని కోట గోడలు. అలాంటి చోట ప్రస్తుతం పార్టీ కోలుకోలేని స్థితిలో కొట్టుమిట్టాడుతుందనే సర్వేలు ఆ పార్టీ వర్గాలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. బుధవారం శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయంలో పార్టీ నియమించిన రాబిన్‌శర్మ టీం నియోజకవర్గంలో జరిపిన సర్వేలపై పార్టీ ప్రముఖులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి ముఖ్యులు, మండల నాయకులు హాజరుకావాలని పార్టీ ఇన్‌చార్జి వాయిస్ మెసేజ్ పంపి చేతులు దులుపుకున్నారు. బుధవారం నాటి సమావేశానికి ముఖ్యులు ఎవ్వరు హాజరు కాలేదని తెలిసింది. సమావేశాలు ఏర్పాటు చేసి ప్రత్యేంగా ప్రత్యక్షంగా ఆహ్వానిస్తేనే హాజరుకాని రోజుల్లో వాయిస్ మెసేజ్‌తో సమావేశాలకు హాజరు కావాలంటే ఎవరు హాజరౌతారు? ఇక పార్టీ టిక్కెట్టు తమకే ఖరారు అనే ధీమాతో ఉన్న నాయకుడు పార్టీ కార్యక్రమాలకు హాజరు కాకుండా ఉండటంపై కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకుల్లో సందిగ్ధత చోటు చేసుకుంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల సమయంలో పార్టీ నాయకుడు అందుబాటులో లేకపోవటంతో పార్టీ అధిష్టానం తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం.

**అతి విశ్వాసంలో నాయకులు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి కంచుకోట, పెట్టని కోడ గోడలు. అయితే 2019లో ఆ పార్టీకి పెద్ద నష్టమే జరిగింది. తరువాత పార్టీ తరఫున పోటీ చేసిన నాయకుడు మూడేళ్ళుగా అందుబాటులో లేకపోవటంతో ఇక్కడ గెలిచిన పార్టీ నాయకుడు తన సామ్రాజ్యంగా మలచుకున్నారు. తిరుగులేని శక్తిగా పార్టీని తనను ప్రజల్లో తీసుకెళ్ళారు. అయితే నేడు అధికార, పాలకపార్టీపై ప్రజల్లో వివిధ కారణాలతో వ్యతిరేకత చోటు చేసుకుంది. అయితే ఈ నష్టాన్ని భర్తీ చేసుకొనుటకు ఇక్కడి శాసన సభ్యులు అన్ని శక్తులను ఒడ్డుతున్నారు. తెలుగుదేశం క్యాడర్‌ను ఆకట్టుకున్నారు. అధికార పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అది తమకు ఎంతో అనుకూలమని 'అతి విశ్వాసంతో' ఉన్నారు.

**సర్వేల్లో ఆందోళన:**

బుధవారం శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం కార్యాలయంలో రాబిన్ శర్మ టీం సమీక్ష పార్టీ వర్గాల్లో కొంత అలజడి సృష్టించిందని చెప్పవచ్చు. ఆ టీం సర్వేల మేరకు ఏర్పేడు, రేణిగుంటల్లో పార్టీ పరిస్థితి బాగా వెనుకబడి ఉన్నట్లు తేల్చారు. ఇక తొట్టంబేడు, శ్రీకాళహస్తి మండలాల్లో బొటాబొటిగా ఉన్నట్లు తేల్చారు. టోటల్‌గా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పరిస్తితి ఆశాజనకంగా లేదని స్పష్టం చేసినట్లు సమాచారం.

# వైకాపా ప్రభుత్వంలో శృతి మించిన అరాచకాలు

**- భారతీయ చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపకులు రామచంద్రయాదవ్**

చిత్తూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త:
వైకాపా ప్రభుత్వంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అరాచకాలు శృతి మించాయని భారతీయ చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపకులు రామచంద్రయాదవ్ ధ్వజమెత్తారు.
పుంగనూరు అల్లర్ల ఘటనకు సంబంధించి చిత్తూరు జిల్లా జైలులో వున్న నిందితులను బుధవారం భారతీయ చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపకులు రామచంద్రయాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వానికి మరో ఆరు నెలలు మాత్రమే అధికారం వుంటుందన్నారు. ఆపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విదేశాలకు వెళ్ళి తలదాచుకోవాల్సి వుంటుందన్నారు. ఇసుక, ఎర్రచందనం, మైనింగ్ అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపా యలు సంపాదిస్తున్న అధికార వైకాపా నాయకులకు ప్రభుత్వం, పోలీసులు అండగా నిలుస్తున్నారని ఆయన ఆరోపించారు. పుంగనూరు అల్లర్ల విషయంలో మంత్రి రామచంద్రారెడ్డితో పాటు ఎస్పీ రిశాంత్‌రెడ్డిలు బాధ్యత వహించాల్సి వుంటుందన్నారు. ప్రతిపక్షాలను అణచివేయడానికి అధికార పార్టీ పోలీసులను అడ్డం పెట్టుకొని కేసులు పెడ్తుందని ఆరోపించారు.
రాజకీయాలకు సంబంధించి తమ పార్టీ ఇప్పట్లో ఎవరితో పొత్తు ఆలోచన లేదని, క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసిన అనంతరం ఆ విషయాలపై ఆలోచించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## చంద్రబాబుకు లక్ష మెజార్టీ సాధనే లక్ష్యం - కోఆర్డినేటర్ సత్యేంద్రశేఖర్

గుడుపల్లె, ఆగస్టు 23 ప్రభాతవార్త



వచ్చే ఎన్నికల్లో కుప్పంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు లక్ష మెజార్టీ సాధనే తమ లక్ష్యమని సైకిల్ యాత్ర కో ఆర్డినేటర్ సత్యేంద్రశేఖర్, తెదేపా కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కనమనపల్లి, గుండ్లసాగరం తదితర గ్రామాల్లో తెలుగుయువత అధ్వర్యంలో సైకిల్ యాత్ర కొనసాగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం అభివృద్ధి చంద్రబాబు చలవేనన్నారు. వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు బాగు పడాలన్నా మరలా చంద్రబాబు సిఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమాల్లో నేతలు బాబునాయుడు, బేటప్పనాయుడు, హేమాంబర గౌడు, డా॥ వెంకటేష్, తెలుగుయువత నేతలు మణి, వెంకటేష్, బిసి సెల్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

రామకుప్పం, ఆగస్టు 23 ప్రభాతవార్త



ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ మురళి హెచ్చరించారు. బుధవారం మండలంలోని విజలాపురం వద్ద సర్వేనెం 28లో గుట్టపోరం బోకు, స్మశాన స్థలాలను ఆయన పరిశీలించారు. ఈస్థలాల్లో ఇదివరకే కొంతమంది తమకు పట్టాలు ఉన్నాయని నిర్మాణాలు చేపట్టడం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వ స్థలంలో ఎవరికీ పట్టాలు ఇవ్వలేదని ఎవరూ ఈ భూముల్లో ప్రవేశించరాదని పేర్కొన్నారు. నకిలీ పట్టాలు ఇచ్చిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని అధికార, ప్రతిపక్ష నేతలు తహశీల్దార్‌ను కోరారు.

## బిసిఎన్ విద్యాసంస్థలచే 40వేల విలువ చేస్తే యూనిఫాం పంపిణీ

కుప్పంరూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త



కుప్పం బిసిఎన్ విద్యాసంస్థలు, లయన్స్‌క్లబ్‌ల అధ్వర్యంలో శెట్టిపల్లి విక్టరీ బధిర పాఠశాలలో చదివే విద్యార్థులకు నలభైవేలరూపాయల విలువ చేసే యూనిఫాం దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా బిసిఎన్ గ్రూప్స్ వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు మంచి సౌకర్యాలు కల్పించి వారు సమాజ ంలో ఉన్నత స్థాయికి ఎదిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ అధ్యక్షుడు డా॥ మహేష్, కుప్పం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యేంద్రశేఖర్, సభ్యులు శివప్రసాద్, మతీన్, సతీష్, మణి, సుబ్రమణ్యం, క ృష్ణమూర్తి, గిరిధర్, కరస్పాండెంట్ గోవిందరాజులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్‌కు ఘన సన్మానం

శాంతిపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త



డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన సాయి ప్రత్యూషను బుధవారం స్థానిక వివేకానంద పాఠశాల ఉపాధ్యాయులు ఘన ంగా సత్కరించారు. సాయిప్రత్యూష ఒకటినుంచి మూడో తరగతి వరకు తమ పాఠశాలలోనే చదివి నేడు ఉన్నత స్థాయికి ఎదగడం ఆనందంగా ఉందని హెచ్‌ఎం అమ్ము మాలతి పేర్కొన్నారు. సాయిప్రత్యూషను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆనంద్, స ంపత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెదేపా నేతలకు 41ఎ నోటీసులు అందించిన పోలీసులు

కుప్పం, ఆగస్టు 23 ప్రభాతవార్త



కుప్పం తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నేతలకు బుధవారం కుప్పం పోలీసులు 41ఎ నోటీసులు అందించారు. గతేడాది తెదేపా అధినేత చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనలో భాగంగా వైకాపా నేతలు అన్న క్యాంటీన్ ధ్వంసం చేసి అడ్డుకోవడాన్ని ప్రశ్నించినందుకు అప్పట్లో కేసు నమోదై బెయిల్ మంజూరైందని వారు తెలిపారు. నేతలు ప్రతాప్ సింహా, జాకీర్ అహ్మద్, రాజేష్, కమల్, బాలు, వినయ్, శ్రీకాంత్, బాలాజీ, లోకేష్, సంతోష్ తదితరులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నిత్యాన్నదానంకు 200 బస్తాల బియ్యం, సరుకులు విరాళం



కాణిపాకం ఆగస్టు 23 ప్రభాతవార్త:
కాణిపాకం శ్రీవరసిద్ది వినయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన న్నదాన పథకంకు ఓ భక్తుడు 200 బస్తాల బియ్యం సరుకులను విరాళంగా అందజేశారు. ఈమేరకు తవణంపల్లె మండలం మైనగుండ్లపల్లెకు చెందిన అంజిరెడ్డి అనే భక్తుడు నిత్యాన్నదాన పథకంకు 200 బస్తాల బియ్యంతో పాటు పప్పు, నూనె, చింతపండు, కూరగాయలు వంటివి మొత్తం 5 టన్నులను ఆలయాని కి అందజేశారు. వీటిని ఆలయ ఈఓ వెంకటేశుకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అన్నదానం ఏఈఓ హరిమాధవరెడ్డి, స్టోర్ ఇన్‌చార్జి చిట్టిబాబు, శేఖర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తవణంపల్లెలో ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు

తవణంపల్లె, ఆగస్టు 23 ప్రభాతవార్త:



స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భం గా స్థానిక ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో టంగుటూరి చిత్రపటాన్ని వుంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల వైకాపీ కన్వీనర్ సిద్దంపల్లె హరిరెడ్డి, నాయకులు తడకర మధుకుమార్, పట్నం బాబురెడ్డిలతో పాటు ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషాదినోత్సవం

వెదురుకుప్పం, ఆగస్టు 23 ప్రభాతవార్త :
తెలుగు భాషా దినోత్స వం ఘనంగా జరుపుకోవడం ఆంధ్రు దుగా గర్వించాలని తెలుగు అధ్యాపకులు చంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సమావేశం ఏర్పాటు చేసి తెలుగఉ భాషాది నోత్స వం వేడుకగా జరుపుకున్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలుగు భాషా చరిత్ర, పుట్టుపూర్వోత్తరాల గురించా సాహిత్యానికి, సమాజనికి ఉన్నట్టువంటి అవినాభావ సంబధాలను గురించి వివరించారు. చరిత్ర మూలాల గురించి యువత తెలుసుకోవాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జువాలజీ లెక్చరర్ లక్ష్మీప్రసన్న, ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ వెంకటేష్, ఫిజికల్ ఎడ్యూకేషన్ లెక్చరర్ భరణినాథ్ రెడ్డి, విద్యార్థులుపాల్గొన్నారు.

## వేదాంతపురాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతా

-సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన జనార్ధన్‌యాదవ్

తిరుపతిరూరల్, ఆగష్టు23 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ వేదాంతపురం గ్రామ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని ఇన్‌చార్జి సర్పంచ్ చెఱుకుల జనార్ధన్ యాదవ్ స్పష్టం చేసారు. వేదాంతపురం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా చెఱుకుల జనార్ధన్ యాదవ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్ యాదవ్‌ను తుడ ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభినందనలు తెలిపి, పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. గ్రామ పంచాయతీ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జనార్ధన్‌కు అభినందలు తెలియజేసి, ఆనందాన్ని వెల్లబుచ్చారు. అంతకమునుపు వినాయకస్వామి ఆలయంలో నార్ధన్ యాదవ్, మోహిత్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేసారు. గతంలో చేపట్టిన అభివృద్ది పనులను యధావిధిగా కొనసాగించడంతో పాటు మోహిత్‌రెడ్డి సహకారంతో మరిన్ని సంక్షేమ అభివృద్ది పనులు పంచాయతీలో చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షులు విడుదల మాధవరెడ్డి, యశోధ, తిరుచానూరు మార్కెట్ యార్డు ఛైర్మెన్ శ్రీవిద్యగణపతినాయుడు, పంచాయతీ కార్యధర్శి, ఈవో పిఆర్డీ గిరిధర్‌రెడ్డి, బిల్ కలెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విఓఏల ఉపాధిని దెబ్బతీసే నిర్ణయాలు

**వెనకకు తీసుకోవాలని డిమాండ్ - డిప్యూటీ తహశీల్దార్‌కు విఓఏల వినతి**

వెదురుకుప్పం, ఆగస్టు 23 ప్రభాతవార్త :
విఓఏలు(సంఘమిత్రాల) ఉపాధిని దెబ్బతీసేలా 3 సంవత్స రాల కాలపరిమితి సర్క్యులర్‌ను ప్రభుత్వం వెనకకు తీసుకోవాలని విఓఏల ఉపాధిని కాపాడాలని డిమాండ్ చేస్తూ బుధవారం డిప్యూటీ తహశీల్ధార్ కోమలకు విఓఏలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మూడు సంవత్స రాల కాలపరిమితి జీవో తీసుకురావడం వలన క్షేత్రస్థాయిలో ఏళ్ళతరబడి పనిచేస్తున్న మాకు ఉపాధిని కోల్పొవలసి వస్తుందని తక్షణం ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



ఉద్యోగ భద్రతతో పాటు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. పది లక్షలు గ్రూపు ఇన్సు రెన్సు పాలసీ వర్తింపజేయాలని చెప్పారు. వివోల మెర్జింగ్ నిలిపివేయాలని, అన్ని రకాల బకాయిలు చెల్లించాలన్నారు. లోకో యాఫ్ కోసం అవసరమైన 5జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలని చెప్పారు. 15 సంఘాలు లోపు ఉన్న సంఘమిత్రాలకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వయస్సు, జెండర్, చదువు పేరుతో విఓఏల తొలగింపు ఆపాలని డిమాండ్ చేశారు. డిమాండ్‌లతో కూడిన వినతి పత్రంను డిప్యూటీ తహశీల్ధార్, ఎపియంలకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విఓఏలు ప్రమీలమ్మ, భాను, దేశి రెడ్డి, సెల్వరాజ్, గిరిజ, శింగారం, హేమలత, వాణి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## పేదల సంక్షేమం సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం



**– నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి**

బాలాయపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:
పేదల సంక్షేమమే సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని జయంపు ఎస్టీ కాలనీ, హరిజనవాడ, అరుంధతీవాడలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారఉల ఖాతాల్లో జమ అవుతున్నట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేసేందుకు వలంటీర్లను, సచివాలయం వ్యవస్థను సీఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల బ్రోచర్లను అందజేశారు. స్థానికులు చెప్పిన పలు సమస్యలను రామ్‌కుమార్‌రెడ్డి అధికారులకు చెప్పి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు వెందోటి కార్తీక్‌రెడ్డి, వైసీపీ నాయకురాలు రాయి దేవిక చౌదరి, తహసీల్దారు శ్రీనివాసులు, ఏవో శిరీష, ఎంపీడీవో రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

## టంగుటూరి ప్రకాశం పంతుల సేవలు మరువలేనివి



**– కమాండెంట్ ప్రకాష్**

వెంకటగిరి, ఆగస్టు 23, ప్రభాతవార్త:
టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవలు మరువలేనివని 9వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ కమాండెంట్ పి.ప్రకాష్ తెలిపారు. స్థానిక 9వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టంగుటూరి ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా పేదలకు ఎనలేని సేవలు చేసినట్లు తెలిపారు. ఆయన చేసిన సేవలు చేసినట్లు తెలిపారు. ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో నా భూమి నా దేశం కార్యక్రమం

వెంకటగిరి, ఆగస్టు 23, ప్రభాతవార్త:



నా భూమి నా దేశం కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు శాస్త్రంగా నిర్వహించారు. ఎంపీపీలు జెడ్పీటీసీలు కలిశాలతో పూజలు నిర్వహించారు. ముందుగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు తమ్మిరెడ్డి తనూజరెడ్డి, రాజశేఖర్, డక్కిలి జెడ్పీటీసీ కలిమిలి రాజేశ్వరి, ఎంపీడీవో విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కనమర్లపూడి సుబ్రమణిని పరామర్శించిన ముక్కాల

నాయుడుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త



నాయుడుపేటకు చెందిన ఆర్యవైశ్య సంఘం నెల్లూరు జిల్లా రూరల్ అధ్యక్షులు కనమర్లపూడి సుబ్రమణిని నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ పరామర్శించారు. ఇటీవల సుబ్రమణి కాలుకు శస్త్ర చికిత్స లు చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారు. నుడా ఛైర్మన్ ద్వారకానాథ్ నాయుడుపేటకు విచ్చేసి సుబ్రమణి నివాసానికి చేరుకున్నారు. ఆయనను పరామర్శించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# జగనన్న ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ ఫలాలు

కోట, ఆగస్టు 23 ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం వైసీపీ మైనార్టీ సెల్ నాయకులు షేక్ మొబిన్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక శ్యామసుందరపురంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన నిధులతో జరుగుతున్న సిమెంటు రోడునడ పనులను మొబిన్‌బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని



ముఖ్యమంత్రి 99 శాతం అమలు చేశారని చెప్పారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని చెప్పారు. కులం, మతం, పార్టీ ఏదీ చూడకుండా అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గ్రామీణ ప్రజలకు చేరుతున్నాయా లేదా అని ఎమ్మెల్యేల ద్వారా గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమానికి శ్రీకారంచుట్టారని తెలిపారు. ఆ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గుర్తించిన పనులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘురామిరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీదే విజయం

**– సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

నాయుడుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా వార్ వన్ సైడ్ అన్నట్లుగా వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీదే విజయం సాధిస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ధీమా వ్యక్తం చేశారు. బుధవారం నాయుడుపేట పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో వైసీపీ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయంతో ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని అన్నారు. ప్రతి భారతీయుడు చంద్రయాన్-3 విజయవంతం కావడంతో గర్విస్తున్నారని తెలిపారు. మన సూళ్లూరుపేట నియోజకవర్గంలో శ్రీహరికోట ఇస్రో ఉండటం మనం గర్వించదగ్గ విషయంగా పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా వార్‌వన్‌సైడ్ అన్నట్లుగా జరుగుతాయని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఐదు వార్డులలో ఎన్నికలు జరిగితే మూడు వార్డులు వైసీపీ ఏకగ్రీవంగా కైవసం చేసుకుందన్నారు. మిగిలిన రెండు వార్డులలో వ్యక్తులు చనిపోతే ఎన్నికలు జరపడం సమంజసం కాదని మేమే ఇచ్చామే తప్ప అకనకడ ఏమీ అద్భుతం జరగలేదన్నారు. రాష్ఠ్రంతో పాటు సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైసీపీ బలంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీ గల్లా జయదేవ్ స్వయంగానే లోకేష్ చేపడుతున్న రాత్రి పాదయాత్ర దండగా అని చెప్పారని తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కుప్పంలోనే ఏమీ చేయలేకపోయిన చంద్రబాబు పుంగనూరులో ఓడించగలవా అని ప్రశ్నించారు. చిన్న వయస్సుడైన భరత్ రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడిని ఓడించడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్‌పర్స న్ కటకం దీపిక, ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి, మున్సి పల్ వైస్ ఛైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు కలికి మాధవరెడ్డి, చదలవాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

వాకాడు, ఆగస్టు 23, ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపిడిఓ గోపినాథ్ ఒకటి రెండు వాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. బుధవారం మండల కేంద్రమైన వాకాడులోని 1,2 వాలంటీర్ పోస్టులకు ఆరు మంది దరఖాస్తులు చేసుకోగా నలుగురు మాత్రమే హాజరైయ్యారు. ఎంపిడిఓ గోపినాథ్ నలుగురికి ఇంట్రోల్ జరిపి, ఉన్నతాధికారులకు లిస్టు పంపడం జరిగిందని ఆయన తెలిపారు. శుక్రవారం దరఖాస్తులు చేసుకున్న నలుగురిలో ఇద్దరినీ ఎంపిక చేసి ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని ఎంపిడిఓ గోపినాథ్ తెలిపారు.

## ఓటర్ నమోదు సక్రమంగా చేపట్టాలి

వాకాడు, ఆగస్టు 23, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ నమోదు కార్యక్రమంలో ఫర్ఫెక్ట్‌గా చేపట్టాలని మైక్రో ఇరిగేషన్ అధికారి, ఎన్నికల స్పెషల్ అధికారి సతీష్ తెలిపారు. బుధవారం వాకాడు మండలంలోని బజారు వీధి, దళితవాడ, మల్లెపూల సెంటర్, మసీదు వీధి, మల్లెపూలు సెంటర్, నెల్లిపూడి, కాశీపురం గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి మరణించింది వాస్తమా కాదా, డూప్లికేట్ ఓట్లు ఉన్నది, పూర్తిస్థాయిలో ఆయన విచారణ చేసారు. యెడల తక్షణం చట్టపరమైన, చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సంబంధించిన అధికారులకు ఆయన సూచించారు. పూర్తి స్థాయిలో సర్వే చేసి ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఆయన వెంట వాకాడు తహశీల్దార్ నరసింహారావు, డిప్యూటి తహశీల్దార్ సారంగపాణి, రెవిన్ ఇన్స్పెక్టర్ సెల్వరాజ్, దేవుని సిబ్బంది తదితరులు ఉన్నారు.

# టంగుటూరు ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకం

కోట, ఆగస్టు 23 ప్రభాతవార్త
ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్యసాహసాలు, త్యాగనిరతి నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయని, సంఘ సంస్కర్తగా ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని ఎంపిడిఓ భవాని పేర్కొన్నారు. బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటీష్



పాలకుల నిరంకుశ ధోరణికి ఎదురొడ్డి మద్రాసులో సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా తన వాణి వినిపించి ఛాతి చూపిన ధీరోదాత్తుడని పేర్కొన్నారు. టంగుటూరు ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అని ఆయన్ను స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. 1872 ఆగస్టు 23న ఆయన జన్మించారని, తన 11వ ఏట తండ్రి మరణించారని, అనంతరం వారి తన పిల్లలతో ఒంగోలుకు వెళ్లి అక్కడు పనిచేసుకుంటే పిల్లలను పోషించారని, చిన్న వయస్సులోనే ప్రకాశం నాటకాలు వేసి చదువు కొనసాగించి న్యాయవాదిగా ఎదిగి స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారని తెలిపారు

# తిరుపతి డివిజన్

## గోమాతను పూజిద్దాం.. గోసంతతిని సంరక్షిస్తాం..
నవీన్ కుమార్ రెడ్డి

**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 23, ప్రభాతవార్త**

గోమాతను పూజిద్దాం.. గోసంతతిని సంరక్షిస్తామని నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి ఆధ్యాత్మిక నగర ముఖద్వారంలో (గోమాత) ఆవు దూడ ప్రతిమను ఏర్పాటు చేయండని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌కి, ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మిక తిరుపతి నగర ముఖ ద్వారంలో శ్రీ వారి భక్తులకు స్వాగతం పలుకుతూ సింబాలిక్‌గా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చక్కటి తెల్లటి ఆవు దూడ ప్రతిమను ఏర్పాటు చేసి హిందూ సనాతన ధర్మంలో గోమాత విశిష్టతను భవిష్యత్ తరాల వారికి తెలియజేయాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఇప్పటికే, గుడికో గోమాత నినాదంతో గోవులను అందిస్తున్నారు. తుమ్మలగుంట వద్ద గోశాలతో పాటు ఇటీవల కాలంలో అలిపిరి పాదాల మండపం వద్ద శ్రీ వారి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం మరో గోశాలను ఏర్పాటు చేయడం శుభ పరిణామం, అనేక మంది భక్తులు గో ప్రదక్షిణ చేసి గోవులను పూజించి తిరుమల కొండకు నడచి వెళ్లడం జన్మజన్మల పుణ్యఫలం అన్నారు. టిటిడి ధర్మకర్తల మండలి చైర్మన్ ఉన్నతాధికారులు సహృదయంతో స్పందించి తిరుపతి ముఖ ద్వార కూడలిలో గోమాత దూడ ప్రతిమను ఏర్పాటు చేయాలని శ్రీవారి భక్తునిగా స్థానికునిగా హింధూ బంధువుల తరపున విజ్ఞప్తి చేసారు.

## ఘనంగా కొరివి వినయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 23, ప్రభాతవార్త**



అఖిలభారత కాంగ్రెస్ కమిటి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర మాజీ చైర్మన్ కొరివి వినయ్ కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో వేడుగా జరిగాయి. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ దళిత సంఘాల నాయకులు, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు 25 కేజీల కేక్‌ను కట్ చేయించి పుష్పగుచ్చాలు అందజేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్ సాకేశంకర్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సి విభాగం కో చైర్మన్ గౌడ పేరు చిట్టిబాబు మాట్లాడుతూ కొరివి వినయ్ కుమార్ దళిత నాయకుడిగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోచైర్మన్లు ఉద్దండి మల్లికార్జున, మహేష్, కోటేశ్వరరావు, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లామ్ తాంతియా కుమారి, లీగల్ సెల్ అధ్యక్షులు గురునాథం , విజయవాడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, తిరుపతి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు చిత్తూరు శివశంకర్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, ఎస్సి విభాగం రాష్ట్ర వైస్‌చైర్మన్, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 25 కేజీల కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు.

## ఎన్ఎంయు నూతన కార్యవర్గం ఎన్నిక

**శ్రీకాళహస్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త**



పట్టణంలోని ఆర్టీసి డిపోలోని ఎన్ఎంయు అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపో మేనేజర్ రాజవర్ధన్‌రెడ్డి హజరయ్యారు. ఈసందర్బంగా గౌరవాధ్యక్షులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా డిపో ఛైర్మన్‌గా ఎస్ఐజె.సాదిక్, డిపో అధ్యక్షులుగా జె.మురళీ, డిపో కార్యదర్శిగాగా జి.శివకుమార్, వర్కింగ్ అధ్యక్షులుగా ఎంఎస్.మణ్యం, ట్రెజరర్‌గా ఎంజి.కుమార్, సహాయ కార్యదర్శులుగా ఆర్.సరస్వతీ, టివి.లక్ష్మి, జి.నిర్మల, పిఎస్.ఖాన్, గ్యారేజీ కార్యదర్శిగా పిసి.కృష్ణలను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి జోనల్ నాయకులు కుమార్, జిల్లా కార్యదర్శి బిఎస్.బాబు, మరియు జిల్లా నాయకులు టి.మోహన్, జె.గుణశేఖర్, వైడి.కుమార్‌లు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైభవంగా వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం

**తొట్టంబేడు, ఆగస్టు 23 ప్రభాతవార్త**



మండలంలోని రామచంద్రాపురం గ్రామం వద్ద వెలసి ఉన్న భగవాన్ వెంకయ్యస్వామి ఆలయంలో 23వ ఆరాధనోత్సవం సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో వెలసిన భగవాన్ వెంకయ్యస్వామికి అర్చకులు ఇందుకుమార్‌శర్మచే విశేష అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణ చేపట్టారు. స్వామివారిని దర్శించునేందుకు వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచే కాకుండా పట్టణం నుంచి కూడా పలువురు భక్తులు విచ్చేశారు. కాగా శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు ఆలయ ధర్మకర్త పిజె.చంద్రయ్యశెట్టి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం అన్నదానానికి విరాళం అందించిన దాతలు శ్రీకాళహస్తి ఆర్యవైశ్య వాసవి నిత్యాన్నదానసత్రం ట్రస్టు, కాళంగి గ్రామానికి చెందిన చిర్రాబత్తిరెడ్డి, లోకేశ్వరిల విరాళంతో అన్నదానం నిర్వహించారు.

## వైయస్ఆర్‌సిపి యువత పగ్గాలు తలపాకు!

**శ్రీకాళహస్తి,ఆగస్టు 23 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ పదవులను ఆశావహులకు అందించే కార్యక్రమంలో శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి నిమగ్నమయ్యారు. ఈనేపథ్యంలో పార్టీని నమ్ముకొని ఉన్న వారికి పదవుల అవకాశం కల్పించటంలో ఆయన తనదైన శైలిలో అవకాశం కల్పిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణ పార్టీ యువత పగ్గాలను పానగల్‌కు చెందిన తలపా దామోదరం రెడ్డికి అందించారు. యువజనుల్లో మంచి గుర్తింపు ఉన్న దామోదర్‌రెడ్డితో పార్టీకి క్యాడర్ సంఖ్య పెరుగుతుందనే అంచనాలతో ఎంఎల్‌ఏ యువజన పగ్గాలను అప్పగించారు.దామోదర్‌రెడ్డి పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీనే నమ్ముకొని నిబద్దతతో పని చేస్తున్నారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డికి దిశ దెశ నిర్దేశం చేస్తూ శాసనసభ్యుడు రాబోవు ఎన్నికల్లో యువజనుల పాత్ర ఎంతో ఉందన్నారు. పార్టీకి విశ్వాసంగా, నమ్మకంతో పని చేసే వారికి అడగకుండానే ఇంటికి పదవులు వస్తాయని అది బియ్యపు మధుసూధనరెడ్డి మార్కు అని ఎంఎల్‌ఏ వివరించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి దామోదర్‌రెడ్డికి నియామక పత్రాలను అందించారు.

## గ్రామీణాభివృద్ధి ఒక్క తెలుగుదేశంతోనే సాధ్యం

**శ్రీకాళహస్తి రూరల్,ఆగస్టు 23 ప్రభాతవార్త**



గ్రామీణాభివృద్ధి,సమాజికాభివృద్ధి ఒక్క తెలుగుదేశం తోనే సాధ్యమని తెలుగుదేశం నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తికి సమీపంలోని పాగాలి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు.ఆయనకు పాగాలి గ్రామంలోని తెలుగుదేశం వర్గాలు బారీ ఎత్తున స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యుడుగా ఉన్నపుడు గ్రామీణాభివృద్ధిని గత నాలుగుసంవత్సరాల గ్రామాల అభివృద్ధిని ప్రజలు బేరిజు వేసుకోవాలన్నారు. నాడు సామాజిక అబివృద్ధియే అజెండాగా బొజ్జల పని చేసారని అయితేనేడు గ్రామాల్లో తమ అనుచరులను ఆర్థికంగా అభివృద్ధి పరచుకునే అజెండాతో పరిపాలన సాగుతుందని విమర్శించారు. ఒక్కరి కోసం గ్రామ భవిష్యత్తును తాకట్టుపెడుతున్నారని దాంతో గ్రామంలో మంచినీటి సమస్య, మురుగు కాలువలు లేకపోవటం, మంచినీటి సరఫరా ప్రశ్నార్థకంగా మారిందని వివరించారు. నేడు తెలుగుదేశం నాయకుడు నారాచంద్రబాబునాయుడు రూపొందించిన మినీ మెనిఫేస్టో మహిళల అభ్యున్నతికి అద్దం పడుతుందన్నారు.మహిళలను స్వశక్తి దిశగా పయనింపజేయుటకు మహాశక్తి పథకాన్ని రూపొందించారన్నారు. ప్రతి కుటుంబానికి అందించే లబ్ధితో పాటు రైతులకు అందించే సహాయాన్ని సుధీర్‌రెడ్డి వివరించారు.ఆయనతో పాటు ఏర్పేడు మండల నాయకులు ధనంజయులు నాయుడు, రెడ్డివారి గురువారెడ్డి,శివశంకర్‌రెడ్డి,క్లస్టర్ ఇన్‌చార్జి చెంచయ్యానాయుడు, చెలికం పాపిరెడ్డి, బాలకృష్ణారెడ్డి,ఆనంద్‌రావు రెడ్డి, మునెయ్య, నాగేశ్వరరావు,గుణయాదవ్, రాచేటి సుబ్రమణ్యం, శేషం నాయుడు, రాఘవేంద్రనాయుడు, రాజా, జగదీష్‌లు పాల్గొన్నారు.

## భానుప్రకాష్‌కి పూర్ణకుంభంతో స్వాగతం

**పుత్తూరురూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:**

పుత్తూరు శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామివారి తిరుణాళ్ళలో నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శనం చేసుకున్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ యుగంధర్, మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పూజలు చేశారు.

## నియోజకవర్గ అభివృద్ధికి తుడానిధులు

**రూ.6 కోట్లు సంబంధిత పనులకు సానుకూలంగా స్పందించిన వీసీ**

**నగరి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



మంత్రి రోజా తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో సంప్రదించిన మేరకు బుధవారం ఆమె సోదరులు రామ్‌ప్రసాద్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పనుల నిమిత్తం తుడా వీసీ ఎం.హరికృష్ణను తుడా కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గంలో తుడా ద్వారా చేపట్టవలసిన అభివృద్ధి పనుల నిమిత్తం మంత్రి రూ.6 కోట్ల అంచనాతో సిద్ధం చేసిన నివేదికను ఆయనకు అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తుడా వీసీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితోను, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితోను చర్చించి పనులు చేపడతామని తెలిపినట్లు మంత్రి సోదరులు తెలిపారు.

## కరెంటు చార్జీ తగ్గాలంటే టీడీపీని గెలిపించండి

**రేణిగుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తామని శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి అన్నారు. మీ ఆశీర్వాదం కోసం మీ ఇంటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని దిగువ మల్లవరం, దళితవాడ, ఎల్ఎన్ కండ్రిగ గ్రామాల్లో టీడీపీ శ్రేణులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బృందమ్మ ముఖ్య అతిథిగా వచ్చారు. ప్రచారంలో పాల్గొన్న వారిలో మండల టీడీపీ అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, జిల్లా టీడీపీ నాయకుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, రేణిగుంట పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహబూబ్‌బాషాతో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగులకు సిపాయి సుబ్రమణ్యం ఆర్థిక సాయం

**తిరుపతి టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త**



అంగవైకల్యవిద్యార్థులచదువులనిమిత్తంరష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత ఎమ్మెల్సీ డా. సిపాయి సుబ్రమణ్యం బుధవారం ఆర్థిక సాయం అందించారు. మదనపల్లికి చెందిన చలపతి పిల్లలు వెంకటేష్, అనూష, ప్రత్యూషలు అంగవైకల్యంతో బాధపడుతున్నారు. వీరికి ఆయన 5000 రూపాయిలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పిల్లల తండ్రి చలపతి మాట్లాడుతూ ఏడేళ్లుగా డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తమ పిల్లల విద్య కోసం సాయం అందించడం మరువలేనిదని కొనియాడారు.

## మహాభారత ఉత్సవాలలో ఉభయదాతలు

**మిస్ ఇండియా ఐకాన్ భావన, తల్లిదండ్రులు, హరికథ భాగవతారిణి రెడ్డి కుమారికి ఘనసన్మానం**

**చంద్రగిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



మహాభారత ఉత్సవాలలో బుధవారం మిత్రా ఫౌండేషన్ చైర్‌పర్సన్ లక్ష్మీ గోపికృష్ణ కుమార్తె మిస్ ఇండియా 2023 ఐకాన్ బావన 14వ రోజున ఉభయదారులుగా పాలుపంచుకున్నారు. పినపెద్ద విరూపాక్షి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాభారత ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం ధర్మారాజుల వారి ఆలయానికి చేరుకున్న లక్ష్మీ గోపికృష్ణ, భావన శ్రీధర్మరాజుల వారికి, ద్రౌపదీ అమ్మవారికి సారెను సమర్పించారు. ఆలయానికి రూ. 10 వేలు విరాళం అందజేశారు. హరికథ భాగవతారిణి రెడ్డి కుమారిని దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించి నగదు కానుకలు అందజేశారు. ఆలయ పూజారి వీరికి సాదర స్వాగతం పలికి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పులికంటి మోహన్ రెడ్డి, రాధ, రేణుకమ్మ, భారతి, రేణుక, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిలోకి ముంగిలిపట్టు మహిళలు

**రూ.43 లక్షలతో ఆసుపత్రి, మహిళా భవనం , వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**

**చంద్రగిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి జేజేలు పలికిన ముంగిలిపట్టు గ్రామ మహిళలు బుధవారం వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీకి చెరగని ఓటు కలిగిన ముంగిలిపట్టు నుండి 30 మందికి పైగా మహిళలను బుధవారం ఆయన కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పార్టీలోకి రావడం శుభపరిణామమన్నారు. మహిళల కోరిక మేరకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గ్రామంలో రూ.43 లక్షలు తుడా నిధులతో ఆసుపత్రి, మహిళా భవన నిర్మాణ పనులకు త్వరలోనే శంకుస్థాపనలు గావించనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదిక మూడున మాసాలలో పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మా కుటుంబానికి అండగా నిలిచిన ముంగిలిపట్టు గ్రామస్థులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తామని అన్నారు. ఈ క్రమంలో మహిళలు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఎంఎల్ఏని తమ గ్రామానికి రావద్దని అడ్డుకున్నామనీ, అయినప్పటికీ తమను ఎంతగానో ఆధరించిన ఎంఎల్ఏకి ఎళ్ళవేళలా అండగా నిలుస్తామన్నారు. సర్పంచ్ భారతి దామోదర్ నాయుడు మాట్లాడుతూ అనివార్య కారణాలతో గ్రామానికి దూరంగా వుంటున్నామనీ, ఇకపై గ్రామంలోనే వుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎంపిపి మావిళిరెడ్డి గారి హేమేంద్రకుమార్ రెడ్డి, పనపాకం డివిజన్ కన్వీనర్ అగరాల దేవారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు తమ్ముళ్ళ ఆత్మశాంతికై వయోవృద్దులకు అన్నదానం

**గంగపల్లి భాస్కర్, బన్నీ మొదటి వర్ధంతికి నివాళులు**

**చంద్రగిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీకి చెందిన దివంగత మాజీ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి గంగపల్లి భాస్కర్, మాజీ తెలుగుయువత మండల అధ్యక్షుడు భానుప్రకాష్ రెడ్డి (బన్నీ) ఆత్మశాంతికై బుధవారం వయోవృద్దులకు అన్నదానం జరిపించారు. చంద్రగిరి పాతపేటకు చెందిన భాస్కర్, బన్నీ టిడిపి విశిష్ట సేవలందించారు. గత ఏడాది రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందారు. ఈ నేపథ్యంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్ నాగయ్యగారి పల్లి వద్ద గల అరుణోదయా వృద్ధాశ్రంలో సేదదీరుతున్న వయోవృద్దులకు వివిధ రకాల రుచికరమైన పిండివంటలతో అన్నదానం జరిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు కాపువీధి సునీల్, న ఒద్యాల బాలాజీ, నాగయ్యగారిపల్లి సునీల్, పండు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుత్రికలకు ఆర్థిక తోడ్పాటు

**చంద్రగిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మార్చి 2023 పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సరస్వతీ పుత్రికలకు దాతల నుండి ఆర్థిక ప్రోత్సాహం లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజశేఖర్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల పురోభివృద్దిలో అనేక సామాజిక సేవలందించిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు తొండవాడకు చెందిన దివంగత పి.లక్ష్మణ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన తనయుడు పియల్ఆర్ క్యాండీ అధినేత లక్ష్మీనాద్ రెడ్డి ఏటా ప్రతిభావంతులైన విద్యార్థినులకు రూ.10 వేలు ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఎం.మనీషా, వై.రోహిణి, ఎన్.భార్గవి, ఎం.మహాలక్ష్మి, సి.చైతన్య కుమారి, కె.దేవి, ఎస్.రోహిణి, కె.పావని, పి.కోకిల ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. వీరిలో మొదటి నలుగురికి ఒక్కొక్కరికి రూ.2500/-లు వంతున చెల్లించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మిగిలిన 5 మంది విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజశేఖర్ రెడ్డి తనవంతుగా ఒక్కొక్కరికీ రూ.2500/-లు చెల్లించారు.అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రేణుక మాతమ్మ వారి ఉత్సవాలు

**తిరుపతి రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కాలూరు అరుందతీ వాడలో బుధవారం గ్రామస్థులు శ్రీ రేణుక మాతమ్మ వారి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి రోజున ఉదయం 8 గంటలకు మహిళలు అమ్మవారికి అంబలి సమర్పించుకున్నారు. 8.30 గంటలకు పుట్టకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పాలు పోయడం జరిగింది, మధ్యాహ్నం 3 గంటలు ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి గెరిగను ఊరేగింపు చేశారు. గ్రామానికి యూత్,గ్రామస్థులతోకలసి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా జరిపిస్తున్నారు.

## సమస్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దండి..!

**ఎంపిపి ఏ.వి.బ్రహ్మానందరెడ్డి**

**రామచంద్రాపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



అధికారులు గ్రామాలలో పర్యటించిన సమస్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపిపి ఏ.వి.బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. జడ్పీటిసి ఢిల్లీరాణి భానుకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భవనాల నిర్మాణాల బిల్లులు కాంట్రాక్టర్లకు సకాలంలో అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డుల మంజూరుపై సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ ప్రగతిని సభకు వినించారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిడిఓ మహ్మద్‌రఫీ, తహశీల్దార్ జి.సి.వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి లావణ్య చంద్రబాబు, ఎంపిటిసిలు మంజుల సిద్దారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జ్ఞానమ్మ, కృష్ణవేణమ్మ, ఏపిఓ హంసవేణి, ఏఓ స్రవంతి, ఏపిఎం రాధమ్మ, కుప్పం బాదూరు వైద్యాధికారి తేజేశ్వరి, పశువైద్యాధికారి డాక్టర్ హేమకుమార్, వివిధ శాఖల ఏఈలు పాల్గొన్నారు.

## పనితీరు మెరుగు పరుచుకోవాలి

**సత్యవేడు, ఆగస్టు23, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, మండల అధ్యక్ష్యులుతో బుధవారం ఇన్‌ఛార్జ్ హెలెన్ సత్యవేడులో నియోజవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పరిశీలకులు సురేంద్ర నాయుడు హాజరయ్యారు. ఈసందర్బంగా హెలెన్ మాట్లాడుతూ మండల అధ్యక్ష్యులు పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు ఓటర్ల జాబితాను పరిశీలించి, అర్హులైన వారికి మాత్రమే ఓటు హక్కు ఉండేలా చూడాలన్నారు. దొంగ ఓట్లను గుర్తించి వాటిని తొలగించేందుకు చర్యలు చూపాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హేమలత, మండల అధ్యక్ష్యుడు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, కన్నయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు

**తిరుమల,ఆగస్టు 23ప్రభాతవార్తప్రతినిధి:**



శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు దర్శించు కున్నారు. విఐపి బ్రేక్‌లో కుటుంబసభ్యులతో కలసి వచ్చిన ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బెస్ట్ అకాడమీషన్ అవార్డు,

**బెస్ట్ ఇన్స్పైరింగ్ టీచర్ అవార్డు అందుకున్న ప్రొఫెసర్‌లు**

**తిరుపతి (విద్య), ఆగస్టు 23, ప్రభాతవార్త**



తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగంలో ఆచార్యులుగా పని చేస్తున్న ప్రొఫెసర్ వైఎస్ శారద, ప్రొఫెసర్ వి. నిర్మలకు ఆవిష్కార ఫౌండేషన్ వారు బెస్ట్ అకాడమీషన్ అవార్డు, బెస్ట్ ఇన్స్‌ఫైరింగ్ టీచర్ అవార్డులతో సత్కరించారు. ఈ అవార్డులను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ భారతి, రిజిస్ట్రార్ ఆచార్య రజనీ బహుకరించారు. ఆంగ్ల భాష, సాహిత్యం, పరిశోధనలో వారు చేసిన కృషికి గాను వారికి ఈ అవార్డును ప్రధానం చేసారు.

## నగరి నియోజకవర్గంకి ఏమి చేశారని వస్తున్నారు

– గాలి భానుప్రకాష్

**నన ఒక్క పరిశ్రమ తెచ్చారా..?న చక్కెర ఫ్యాక్టరీలు తెరిపించారా..?**

**నగరి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



వైసీపీ పాలనలో నగరి నియోజకవర్గానికి ఏమి చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వస్తున్నారని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం నగరిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన ఒక్క హామీనైనా నెరవేర్చారని, ఒక్క పరిశ్రమ తెచ్చారా..? గాజులమండ్యం చక్కెర ఫ్యాక్టరీ తెరిపించారా..? సహకార పాలకేంద్రం తెరిపించారా...? హామీ తుంగలోతొక్కి కోట్ల విలువైన ఆస్తులను అమూల్‌కు కట్టబెడతారని డిమాండ్ చేశారు. మరమగ్గ కార్మికులకు 500 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి ప్రస్తుతం ఇచ్చారా...కరెంటు చార్జీలు 8 సార్లు పెంచి ప్రజలపై భారం వేశారన్నారు. ఇక్కడ గెలిచిన రోజా జగనన్న భజన మాని హామీలు నెరవేర్చమని అడగాలన్నారు. మీ పాలనలో ఇసుక, మట్టి దోచేశారని, కొండలు, గుట్టలు మాయం చేశారని తెలిపారు. ఒక్క హామీ నెరవేర్చకుండా నగరికి వచ్చి ఏమి చేస్తారని తెలిపారు. సమావేశంలో నగరి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్‌బాబు, టీడీపీ నాయకులు కృష్ణారెడ్డి, జ్యోతినాయుడు, గుణశేఖర్‌నాయుడు, తులసి మొదలియార్, మునిరత్నం నాయుడు, బాబు, శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగరిలో ఓటర్ల జాబితా అవకతవకలపై ఆర్డీవోకి వినతి - టీడీపీ

**నగరి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



నగరి మున్సిపాలిటీలో గుర్తింపు లేని ఓటర్లను పరిశీలించాలని రిటర్నింగ్ అధికారికి టీడీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. నగరి పట్టణానికి సంబంధం లేని ఓటర్లు ఉంటే వాటిని తొలగించాలని ఆయన కోరారు. గుర్తింపు లేని ఓట్లు తీసి వేయాలని, అవకతవకలు జరుగుతున్నాయని వారు డిమాండ్ చేశారు. ఇకపై అవకతవకలు జరగకుండా చూడాలని తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు కన్యాకాపరమేశ్వరి ఆలయంలో వైభవంగా వరలక్ష్మీవ్రతం

**-నగర ప్రజలకు ఆలయ కమిటీ ఆహ్వానం**

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 23 ప్రభాతవార్త:**

రేపటి రోజు శుక్రవారం 'వరలక్ష్మీవ్రతం' పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక కొత్తవీధిలోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉదయం 8 గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ కార్యదర్శి దిండుకుర్తి నరసింహులు తెలిపారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా వైభవంగా వరలక్ష్మీవ్రతం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ పూజలో పాల్గొని నోములు నోచుకోవడానికి చుట్టుపక్కల వీధులలోని మహిళలు పెద్ద ఎత్తున వ్రతంలో పాల్గొంటారన్నారు.మొదటి బ్యాచ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని,వచ్చిన జనాభా ప్రకారం బ్యాచ్‌ల ప్రకారం పూజలో పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నారు. సమావేశంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు మధుసూధన్‌రావు, ఫెస్టివల్ కమిటీ మెంబర్ వెంకటేష్ గుప్తా,కమిటీ సభ్యులు సురేష్,రామ్మూర్తి, సుకుమార్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్‌పి నగర అధ్యక్షుడిగా దిండుకుర్తి నరసింహులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 23 ప్రభాతవార్త:**



విశ్వ హిందూపరిషత్(విహెచ్‌పి) తిరుపతి నగర అధ్యక్షుడిగా 'తిరుపతి ఆర్యవైశ్య సంఘం' అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు నియమించబడ్డారు.గత నెల 1,2 తేదీలలో మదనపల్లిలో జరిగిన విహెచ్‌పి ప్రాంత సమావేశంలో ఈ మేరకు ప్రాంత కార్యదర్శి కాకర్ల రాముడు అధ్యక్షుడిగా దిండుకర్తి నరసింహులును ప్రకటించారు.తిరుపతి ఆర్యవైశ్య సంఘానికి రెండవ పర్యాయం అధ్యక్షుడిగా ఉన్న నరసిహులు సేవాతత్పరత,హిందూ ధర్మం పట్ల నిష్ట,సనాతన విలువల పరిరక్షణ పట్ల అంకితభావం గుర్తించి అధ్యక్షుడిగా ఎన్నిక చేసినట్లు కార్యదర్శి కాకర్ల రాముడు వివరించారు.

## చెత్తకు నిప్పు అంటించినందుకు జరిమానా

**తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 23, ప్రభాతవార్త**



ఆర్టీసీ ప్రాంగణంలో చెత్తకు నిప్పు అంటించినందుకు ఐదు వేల రూపాయిలు నగర పాలక సంస్థ విధించడం జరిగింది. బుధవారం తిరుపతి ఆర్టీసి ప్రాంగణం, పింక్ టాయిలెట్స్ సమీపంలో పెద్ద ఎత్తున చెత్త వేసి నిప్పు పెట్టిన ఘటనపై కమిషనర్ హరిత ఆదేశాల మేరకు హెల్త్ ఆఫీసర్ డా. యువ అన్వేష్ తనిఖీ చేసారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతపై నిర్లక్ష్యం వహించి, పారిశుద్ధ్య నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్టీసి బస్టాండ్‌లోని చెత్తను నిప్పు పెట్టారని, మంగళవారం మధ్యాహ్నం నుంచి అర్ధ రాత్రి వరకు నిప్పు రగిలి, దట్టమైన పొగలు ఆ ప్రాంతాన్నికమ్మేశాయన్నారు. వాటర్ ట్యాంకర్ ద్వారా మిగిలిన మంటలని అదుపు చేసి, అక్కడున్న వ్యర్థాలను తొలగించడం జరిగిందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయడం, చెత్తకు నిప్పు పెట్టడం చట్ట విరుద్ధమని, నిబంధనలను అతిక్రమించిన ఆర్టీసి మేనేజర్‌కు నోటీసులు జారీ చేయడంతో పాటు కమిషనర్ హరిత ఆదేశాల మేరకు ఆర్టీసీకి రూ. 5000 జరిమానా విధించామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ సుమతి, సానిటరీ ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు పాల్గొన్నారు.



## మా నమ్మకం జగనన్న

**రేణిగుంట, ఆగస్టు 23 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రజల నమ్మకం జగనన్న అయితే నియోజకవర్గ ప్రజల నమ్మకం మదన్న అని ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం అత్తూరు పంచాయతీ ఇసుక మిట్ట, ములగమూడి, ములగమూడి దళితవాడ, సుందరమ్మ కండ్రిగ గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డిల ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగారు. ఎమ్మెల్యే ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేసినందుకు సర్పంచ్ కలపాటి ప్రసాద్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గడప గడపకు తిరిగిన వారిలో తహసీల్దార్ ఉదయ్ సంతోష్, ఈవోపీఆర్డీ రత్నమ్మ, రూరల్ సీఐ సుబ్బరాయుడు, జడ్పీటీసీ సంధ్యారాణి, వైసీపీసీనియర్ నేతలు జువ్వల దయాకర్‌రెడ్డి, యోగీశ్వర్‌రెడ్డి, జిల్లా వైసీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ రసూల్, సర్పంచ్‌లు డా. గంగారి రమేష్, నాగేషం, మునిశేఖర్‌రెడ్డి, ముద్దరాయలు, గురవరాజుపల్లి, వైసీపీ నేత రహీం, రేణిగుంట పట్టణ వైసీపీ అధ్యక్షుడు ప్రభాకర్, రేణిగుంట మండలం వైసీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదిర్, ఎంపీటీసీలు ధనంజయరెడ్డి, శశికిరణ్, ఆనందరావు, వైసీపీ నేతలు శ్రీధర్‌రెడ్డి, బెనర్జి, మహిళా నాయకురాలు అరుణాదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

## బాలల వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనపై తనిఖీలు

తొట్టంబేడు, ఆగస్టు 23 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లోని ఇటుక బట్టీల వద్ద వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక తనిఖీలు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులపై ఇటుక బట్టీలు, దుకాణాలలో పిల్లలను నియమించుకోవడం బడికి వెళ్ళాల్సిన వయస్సులో వెట్టిచాకిరీ చేయించడం చట్టరీత్యా నేరమని, ఇటుక బట్టీ యజమానులు , దుకాణాదారులకు ఉప కార్మిక కమిషనర్ బాలునాయక్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తిరుపతి ఉప కార్మిక కమిషనర్ బాలునాయక్, తిరుపతి జిల్లా సహాయ కార్మిక కమిషనర్ కృష్ణారెడ్డి, సహాయ కార్మిక అధికారులు జి.రంగనాథ్, శ్రీమన్నారాయణ, చిన్నలాలప్ప, రాజయ్య, ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తుడా ఛైర్మెన్ పదవికి వన్నె తెచ్చేలా పని చేస్తా

- సుదీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం
-ఉద్యోగులలో జవాబుదారీ తనం పెరగాలి
-సర్వసభ్య సమావేశంలో తుడ ఛైర్మెన్, మోహిత్‌రెడ్డి



తిరుపతిరూరల్, ఆగష్టు23 ప్రభాతవార్త: తిరుపతి రూరల్ మండలం ప్రగతి పథంలో పయణిస్తుందని, రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా మండలంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని తుడ ఛైర్మెన్, ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. బుధవారం తిరుపతిరూరల్ ఎంపిడిఓ సమావేశ మందిరములో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తుడ ఛైర్మెన్ అధ్యక్షతన జరిగింది. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడ) ఛైర్మెన్ హోదాలో మండల సర్వసభ్య సమావేశానికి హజరైన ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అభినందలు వెలువెత్తాయి. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. తుడ ఛైర్మెన్ పదవికి వన్నె తెచ్చేలా పని చేస్తాని మోహిత్‌రెడ్డి స్పష్టం చేసారు. అనంతరం తుడ ఛైర్మెన్ శాఖలవారీగా సమీక్షించారు. సర్వసభ్య సమావేశంలో చర్చకు వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజా జీవితంలో పదవులు ఉన్నంతకాలం కాదు.. వ్యక్తిత్వం, సంస్కారం ఉన్నంతకాలం ప్రజలు ఆదరిస్తారని, తన తండ్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి భ్యాస్కర్‌రెడ్డి సూచించినట్లు తెలిపారు. గత సమావేశంలో స్వీకరించిన వినతులకు పరిష్కారం, అభివృద్దిని అధికారులు తెలియజేసారు. గ్రామీణ నీటిపారుదల శాఖ చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎంపిపి కోరారు. మత్తు పదార్థమైన గంజాయి మహమ్మారి నుండి యువతను కాపాడాల్సిన బాధ్యత మనంద రిపై ఉందన్నారు. అల్లరి, రౌడీ మూకల ఆటలు కట్టించాలని తిరుచానూరు, ముత్యాలరెడ్డిపల్లి సి.ఐలు శివప్రసాదరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డిలకు సూచించారు. గంజాయి రహిత మండలంగా తిరుపతి రూరల్లో చర్యలు చేపడతామన్నారు. అత్యవసర సమయాల్లో 100, 112కు కాల్ చేసి, ఫిర్యాదు చేయాలన్నారు. తిరుచానూరు పరిధిలో హిజ్రాల ఆగడాలు ఎక్కువైనాయని ఫిర్యాదు రాగా చర్యలు తీసుకుంటామని సి.ఐ సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. నూతన ఇన్‌చార్జి సర్పంచ్‌లు ఎన్నికైన వేదాంతపురం గ్రామ సర్పంచ్ చెఱుకుల జనార్ధన్ యాదవ్, గాంధీపురం సర్పంచ్ మన్నూరు లక్ష్మీకి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిటిసి రత్నమ్మ, ఉప మండలాధ్యులు విడుదల మాధవరెడ్డి, యశోధ, ఎంపిడిఓ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని కలపి వుంచడమే తమ లక్ష్యం..!

-టిడిపి నాయకురాలు సులివర్తి సుధారెడ్డి



చంద్రగిరి, ఆగష్టు 23 ప్రభాతవార్త: గ్రామాన్ని ఏకతాటిపై కలిపివుంచడమే తమ లక్ష్యమని టిడిపి నాయకురాలు సులివర్తి సుధారెడ్డి అన్నారు. ముంగిలిపట్టు గ్రామంలో చోటుచేసుకున్న స్థల వివాదాన్ని బుధవారం ఆమె గ్రామానికి చేరుకుని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో రోడ్డు విస్తరణ కొరకు జరిగిన భూసేకరణలో స్థలం కోల్పోయిన వారు ఇక్కడ శిధిలావస్థకు గురైన ఆసుపత్రి స్థలంలో పట్టా పొందినట్లు తెలిపారు. అయితే అప్పటి తహశీల్దార్ పట్టా మంజూరు చేసే క్రమంలోనే తిరస్కరించి మరో ప్రదేశంలో స్థలం చూపించాల్సి వుందన్నారు. గ్రామస్థుల అభ్యంతరంతో తహశీల్దార్ పట్టా రద్దు చేయడంపై కోర్టును ఆశ్రయించిన బాధితుడు స్టే పొందినట్లు తెలిపారు. ముంగిలిపట్టు గ్రామం తెలుగుదేశం కుటుంబమన్నారు. గ్రామాన్ని స్థల వివాదంతో విడగొట్టకూడదని సదరు కుటుంబాన్ని ఒప్పించి భూమిపూజ చేయడం జరిగిందన్నారు. వాస్తవానికి టిడిపి ప్రభుత్వం వచ్చాక ఆసుపత్రి భవన నిర్మాణం చేయాలని భావించామని, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా సమస్య పరిష్కారం సామరస్యంగా చేయడానికి ముందుకు వచ్చామన్నారు. కోర్టును ఆశ్రయించిన బాధిత రామానాయుడు తనకు ప్రత్యామ్నాయంగా స్థలాన్ని కేటాయిస్తే ఆసుపత్రి స్థలాన్ని వదులుకోవడానికి అభ్యంతరం లేదన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ, టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ భాషా, టిడిపి గల్లా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు సక్కుర్ ధనంజయ రెడ్డి, దొమ్మలపాటి సతీష్, గ్రామకమిటీ అధ్యక్షుడు సి.కె.నాగరాజు నాయుడు, వడ్లమూడి హరి, వడ్లమూడి దిలీప్ చౌదరి, శశికుమార్ నాయుడు, బి.రమేష్ నాయుడు, బి.మోహన్ నాయుడు, వేణుగోపాల్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నేతల్ని అరెస్ట్ చేయాల్సిందే

- మండల తెదేపా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్



కుప్పం, ఆగస్టు 23 ప్రభాత వార్త : సచివాలయంలో ఉద్యోగం తీసిస్తామని చెప్పి ఏడు లక్షలు కాజేసిన అధికార పార్టీకి చెందిన ఎంపిటిసి తిమ్మరాయన్, మహిళా సర్పంచ్ కుమారుడు రామచంద్రన్‌లను వెంటనే పోలీసులు అరెస్ట్ చేయాలని మండల తెదేపా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, రాష్ట్ర నేత శాంతారాం , యూనిట్ ఇన్‌చార్జ్ రామచంద్ర డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైకాపా పాలనలో గ్రామస్థాయి నుంచి పైస్థాయి వరకు ఆపార్టీ నేతలు దోచుకుంటున్నారనేందుకు ఇదో ఉదాహరణ అన్నారు. గణేష్‌పురంకు చెందిన కామరాజ్ అనే యువకుడ్ని సచివాలయంలో ఉద్యోగం ఇప్పిస్తామని 7లక్షలు వసూలు చేసి మోసగించిన వైకాపా నేతలను వెంటనే ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రధానంగా యువతను మోసగించడం దారుణ మన్నారు. కుప్పంనుంచి వైకాపా ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పి.ఎ.కి ముడుపులు చెల్లిస్తున్నామని కొందరు అధికార పార్టీ నేతలు పేర్కొంటున్నారన్నారు. అధికార పార్టీకి చెందిన ఎంపిటిసి తిమ్మరాయన్ మల్లానూరు ప్రాంతంలో కాలనీ ఇళ్లలబ్దిదారులు, రేషన్‌బియ్యం అక్రమ రవాణాదారులనుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో డబ్బులు చెల్లిస్తే తప్ప పనులు జరగడం లేదన్నారు. నిరుద్యోగ యువకుడ్ని మోసగించిన ఉదంతంపై 'వార్త'లో వచ్చిన కథనాన్ని దేశం నేతలు చూపించారు. సమావేశంలో నేతలు రాజగోపాల్, ఎవి రవి, వసంతమ్మ, బగ్గిడి వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## టంగుటూరికి చిహ్నంగా సత్యవేడు




సత్యవేడు, ఆగస్టు 23 ప్రభాతవార్త: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుకు చిహ్నంగా సత్యవేడులో ఓ మార్కెట్ సముదాయంను నిర్మించారు. స్వతంత్ర్య సమరయోధుడిగా రాజనీతి శాస్త్రజ్ఞుడిగా, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కీర్తిని గడించిన టంగుటూరి ప్రకాశం పంతులు పేరుతో సత్యవేడు- చెన్నైరోడ్డులో ఓ దినసరి కూరగాయల మార్కెట్ సముదాయంను అప్పటి తొలి సివిల్ కాంట్రాక్టర్ దివంగత ఆరుముగం ఆచ్చారి ఇచ్చిన సూచనలు, సాంకేతిక పరిజ్ఞానంతో పటిష్టంగా ఈ సముదాయంను నిర్మించారు. అప్పటి సర్పంచ్ ఎంఎం ముని సుబ్రమణ్యం పంచాయితీ, నియోజకవర్గ నిధులను సమీకరించి ఈ మార్కెట్ సముదాయంను రూపుదిద్దారు. 1972 సెప్టెంబర్ 24న ఆనాటి ముఖ్యమంత్రి పివి నరసింహరావు చేతులు మీదుగా బహిరంగ సభ ఏర్పాటు చేసి అట్టహాసంగా ప్రారంభించారు. స్వాతంత్ర్య సమరయోధుల పేరుతో కొన్ని భవనాలను నిర్మించి వారి స్ఫూర్తిని కొనసాగించే దిశగా అప్పటి నేతలు తీసుకున్న చొరవ ఆదర్శనీయం..అనుసరనీయం. ప్రస్తుతం ఈ మార్కెట్ సముదాయం వల్ల పంచాయితీకి మంచి ఆదాయం ఇవ్వడం గమనార్హం. ఆగష్టు23 టంగుటూరి జయంతి నేపధ్యంలో సదా ఆయనను స్మరించండి.

## పాదిరేడు రోడ్డు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలి



వడమాలపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త: పాదిరేడు గ్రామానికి వెళ్లే మార్గంలో హైవే రోడ్డుపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున అండర్ బ్రిడ్జి నిర్మించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డిమాండ్ చేశారు. వడమాలపేట మండలం తహసీల్దార్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలన్నీ ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై స్పందించిన అధికారులు సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. బంగారెడ్డి కండ్రిగ, రామరాజు కండ్రిగ, ఏఏ డబ్ల్యులలో విద్యుత్ లైన్ గురించి, సీతారామపురం శ్మశాన వాటిక గురించి, ఎనమలపాళెం శ్మశాన వాటికకు వెళ్లే దారిలో కాలువకు వారధి నిర్మించాలని కోరారు. టీసీ అగ్రహారం గ్రామంలో దళితుల భూములకు వెళ్లే దారి గురించి అధికారులకు వివరించారు. సమస్యలను విన్న అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఎంపీడీవో భానుమూర్తి, ఎలక్ట్రికల్ ఏఈ భాస్కర్‌రాజు, వ్యవసాయశాఖ అధికారి విజయకుమార్, ఏపీఎం మురళీకృష్ణారెడ్డి, వైద్యాధికారి చక్రపాణి, హౌసింగ్ శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఎమ్మార్పీఎస్ నగరి నియోజకవర్గ ఇన్‌చార్జి వావిళ్ల శివయ్య మాదిగ ప్రసాద్, వడమాలపేట ఎంఎస్‌పీ అధ్యక్షుడు తిత్తులూరు మధు మాదిగ, ఉపాధ్యక్షుడు గురవయ్య మాదిగ, పర్రి గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి తిత్తులూరు తులసిరాం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటర్ల జాబితాను తయారు చేయాలి

తిరుపతి ఓటర్ల నమోదు అధికారి, కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 23 ప్రభాతవార్త: పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సహకరించాలని ఓటర్ల నమోదు అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. బుధవారం ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు సహకరించాలని అన్నారు. బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి తిరిగి ప్రస్తుతం వున్న ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నారని, పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు సంపూర్ణంగా సహకరించినట్లయితే ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించగలమన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నా ఏఈఆర్‌ఓల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, తహశీల్దార్ వెంకటరమణ, ఈడిటి జీవన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ద్రౌపదీదేవి కళ్యాణోత్సవం



ఏర్పేడు (శ్రీకాళహస్తి రూరల్)ఆగష్టు 23 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గం పుణ్యక్షేత్రంగానూ, అధ్యాత్మిక నిలయంగా విరాలజిల్లుతుంది. ఇటు శ్రీకాళహస్తీశ్వరాలయం అటు గుడిమల్లాం, ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేటలో ధర్మరాజుల తిరునాళ్లు భారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో పాపానాయుడుపేటలో ధర్మరాజుల ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం ద్రౌపదీదేవి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణానికి పేట ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కకూడా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కళ్యాణానికి గ్రామ సర్పంచ్ లలితా కరుణాకర్, చేనేత సంఘ సభ్యులు ఎం.అన్నామలై మొదటి, ఎం.చిన్నసుబ్రమ ణ్యం, మాజీ సర్పంచ్ టి.సుబ్రమణ్యం, టి.హరి, డి.మాధవయ్య, చేరి ఏలుమలై,ఎస్ ఎస్‌చంద్ర, మేకలత్తూరు చంద్రశేఖర్, ఎం.అన్నాదొరై మొదలి, మాజీ సర్పంచ్ గోవిందస్వామి దండా రాజ, నాటం చంద్రశేఖర్ మొదలిలు హాజరయ్యారు.

## ఉచిత సేవకులను కొనసాగించండి...దళారులను అరికట్టండి



శ్రీకాళహస్తి,ఆగస్టు 23 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో విధులు నిర్వహించుటకు రెగ్యూలర్ సిబ్బంది సరిపోవటం లేదని కాబట్టి వారిని కొనసాగించాలని, ఆలయంలో దళారులను కట్టడి చేయాలని పాలకులు ఆలయాధికారికి విన్నవించారు. మంగళవారం ఉదయం నుంచి ఆలయంలో ఉచిత సేవకులను కొన్ని కారణాలతో తొలగించారు. బుధవారం ఉచిత సేవకులుగా విధులు నిర్వహిస్తూ తొలగించిన ఉచిత సేవకులు, అర్చకులు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు శ్రీనివాసులును కలసి తమ వెతలను వివరించారు.ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్పందించి నిత్యం వేలాది మంది భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనార్థం ఇక్కడకు వస్తున్నారని, ఉత్సవాల సమయాల్లో దివిటీలు మోసే కూలీల నుంచి,ఊరేగింపుల వరకు ఉచిత సేవకులే తమ సేవలందిస్తున్నారన్నారు.ఈ విషయాన్ని అధికారులు గుర్తించుకోవాలన్నారు.ఈ సమస్యపై తొలగించిన ఉచిత సేవకులు శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి దృష్టికి తెచ్చారు. ఆయన వెంటనే ధర్మకర్తల మండలి ఛైర్మెన్ దివిటీలు చర్చించి వారి సమస్యలను వెంటనే అధికారులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు.దేవస్థానంలో దళారుల దందాను అరికట్టుటలో అధికారులు చొరవ చూపాలంటూ ఆదేశించారు.ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవస్థల్లో సమస్యలు వస్తుంటాయని అయితే వాటిని సంయమనంతో పరిష్కరించుకోవాల్సి ఉందన్నారు. ఈ నేపధ్యంలో ఆలయంలో ఉచిత సేవకులకు సంబంధించి స్పష్టత ఉండాలని అభిప్రాయపడ్డారు. ఒక్కసారిగా ఆలయం మీద ఆధారపడి జీవిస్తున్న వందల కుటుంబాలను వీధుల్లో పడేయటం మంచిది కాదని ఛైర్మెన్ అభిప్రాయపడ్డారు. అంతేకాక ఆలయంలో ఉచిత సేవకులు లేకుంటే పనులు జరగవని వివరించారు. వారిని వెంటనే విధుల్లో కొనసాగించాలని అధికారులను కోరారు.

## తల్లీబిడ్డ వాహన సేవలు వినియోగించుకోవాలి



నగరి, ఆగస్టు 23 ప్రభాతవార్త: తల్లీబిడ్డ వాహన సేవలు వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రభావతిదేవి అన్నారు. బుధవారం పుదుపేటలోని డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ 102 తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను గత ఏడాది ఏప్రిల్ 1వ తేదీ ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. ఇందులో భాగంగా 500 కొత్త వాహనాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లాకు 16 వాహనాలు సమకూర్చామన్నారు. ఈ వాహనాలు గత ఏడాది నుంచి ప్రస్తుత ఏడాది జూలై 2023 వరకు 10238 మంది బాలింతలకు సురక్షితంగా వారి ఇంటికి తరలించడం జరిగిందన్నారు. ఈ సమాచారాన్ని విస్తృతంగా క్షేత్ర స్థాయిలో ఉన్న ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని అందరికి తెలియపరచి అందరూ సేవలు వినియోగించుకునేలా చేయాలన్నారు. కార్యక్రమంలో డా. రమేష్, డెమో జయరాముడు, ఆరోగ్య విద్యాధికారి రాజేంద్రప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విగ్రహాల చుట్టూ వేస్తున్న మార్బుల్స్ ఏర్పాటు చేయాలి



తిరుపతి కార్పొరేషన్, ఆగష్టు 23 ప్రభాతవార్త : దండి మార్చ్ విగ్రహాల చుట్టూ వేస్తున్న మార్బుల్స్ మరింత నాణ్యతతో ఏర్పాటు చేయాలని కమిషనర్ హరిత పేర్కొన్నారు. బుధవారం కమిషర్ హరిత నగర పాలక సంస్థ పరిధిలోని ముత్యాలరెడ్డి పల్లి కూడలి వద్ద ఏర్పాటు చేసిన దండి మార్చ్ విగ్రహాల వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులను పరిశీలించారు. రైలింగ్ పనులు, ఫుట్ పాత్ ఇంకో అరడుగున పెంచి వేయాలన్నారు. అలాగే రంగుల రంగుల పూల మొక్కలతో కూడలిని ఆకర్షణీయంగా చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్నీ కూడళ్ళలో జరుగుతున్న సుందరీకరణ పనులు మరింత వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.

## గాయపడిన పోలీసులకు రూ.5 లక్షలు సహాయం

చిత్తూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త: పుంగనూరులో పోలీసులపై తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు చేసిన దాడుల్లో గాయపడి చికిత్స పొందుతున్న పోలీసులకు రాష్ట్ర అర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డి ఆర్థిక సహాయంను అందించారు. రాష్ట్ర అర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డి బుధవారం ఎస్పీ రిశాంత్‌రెడ్డిని కలిసి విజయానందరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపున 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు.

## గాయపడిన పోలీసులకు రూ.1 లక్షల ఆర్థిక సహాయం



చిత్తూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త: పుంగనూరు ఘటనలో తెలుగుదేశం నాయకుల దాడిలో గాయపడిన పోలీసులు గాయపడిన ఘటనపై రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్ ఎస్పీ రిశాంత్‌రెడ్డిని కలిసి ఒక లక్షల రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. ఎస్పీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, ఆయన తనయుడు బుల్లెట్ అప్పులు ఎస్పీ రిశాంత్‌రెడ్డిని కలిసి ఈ చెక్కును అందజేశారు.

## విద్యుత్ కోతలపై సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

కుప్పం, ఆగస్టు 23 ప్రభాతవార్త : అప్రకటిత విద్యుత్ కోతలకు నిరసనగా బుధవారం మున్సిపల్ పరిధిత ఒబిగానిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట జాతీయ రహదారిపై రైతులు ధర్నా చేపట్టారు. ఈస ందర్భంగా కౌన్సిలర్ సెల్వరాజ్, తెదేపా యువనేత జ్యోతీశ్వర్ మాట్లాడుతూ వ్యవసాయానికి రోజుకు రెండుగంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తున్నారని దాంతో కూడా మరలా కోతలు విధిస్తున్నారన్నారు. దీంతో పంటలు ఎండుతూ రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చేతికొచ్చిన పంటలు కోల్పోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఎస్సై శివకుమార్ రైతులతో మాట్లాడి ధర్నా విరమింపజేశారు. అనంతరం రైతులు కుప్పం రెస్కో కార్యాలయంలో ఎండి సుబ్రమణ్యంను కలసి సమస్యను వివరించగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో రైతులు వెనుతిరిగారు.

## చంద్రయాన్ 3 విజయవంతంతో... అవధులు లేని ఆనందం

నగర పాలక సంస్థ మేయర్ శిరీష



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 23 ప్రభాతవార్త : చంద్రయాన్ 3 విజయవంతం అవధుల్లేని ఆనందం కలిగించిందని నగర పాలక సంస్థ మేయర్ డా. శిరీషా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశానికి చందమాయ అందిన రోజుని తీసుకొచ్చి సరికొత్త చరిత్ర సృష్టించింది ఇస్రో. తొలసారిగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై భారతదేశం విక్రమ్ ల్యాండర్ దింపి నవశకానికి నాంది పలికింది. ఈ అద్భుతమైన విజయానికి కారకులైన ఇస్రో శాస్త్రవేత్తలకు, భాగస్వాములైన అందరికీ అభినందనలు తెలిపారు.

## చంద్రయాన్ విజయవంతంతో బిజెపి సంబరాలు



తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాత వార్త : చంద్రయాన్ విజయవంతంతో తిరుపతిలో బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఇస్రో ఛైర్మన్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపుతూ టపాసులు పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపినాథ్‌రెడ్డి, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ అక్కిపల్లి మునికృష్ణ యాదవ్,బిజెపి తూర్పు మండల ఉపాధ్యక్షుడు తొండమునాటి సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి, బిజెపి నాయకులు రాజశేఖర్ రెడ్డి రంగస్థలం కళాకారులు హరి కేశవ రెడ్డి, ఇస్రో శాస్త్రవేత్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్రయాన్ -3విజయవంతంపై సంబరాలు



కుప్పంరూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త :చంద్రయాన్ -3 ప్రయోగం విజయవంతం కావడం పట్ల కుప్పంలో వివిధ పార్టీల నేతలు సంబరాలు జరుపుకున్నారు. చంద్రయాన్-3 ఉపగ్రహం జాబిలిపై విజయవంతంగా చేరుకోవడం భారతదేశ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. ఇస్రో శాస్త్రవేత్తల కృషి అమోఘమన్నారు. ఈసందర్భంగా బాణ సంచా కాల్చారు. కార్యక్రమంలో మునస్వామి, నరేష్, శివశంకర్, ప్రభాకర్,పాండు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయవంతం సంబరాలు



శ్రీకాళహస్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త : భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మరియు రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గం కన్వీనర్ కోలా ఆనంద కుమార్ సూచనలు మేరకు చంద్రయాన్-3 దిగ్విజయంగా విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు మరియు సిబ్బందికి శుభాకాంక్షలు మరియు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు చాగణంశైలజ, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేలిగోపాల్, ప్రధాన కార్యదర్శిలు మద్దువాసుయాదవ్, పుణ్యం డిల్లీ కుమార్, ఓబిసి మోర్చా పట్టణ అధ్యఇక్షులు కన్నా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు శ్రీపురం సుధాకర్, రాజ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు



శ్రీకాళహస్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త : చంద్రయాన్-2 వైఫల్యం నుంచి పొందిన అనుభవాలతో నేడు చంద్రయాన్-3ని విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు వారి కృషి పట్టుదల ఎనలేనివని భారతీ యులుగా విజయం మనకు గర్వకారణమని ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

**శాస్త్రవేత్తలకు మాజీ ఎంఎల్ఏ ఎస్సీవీ అభినందనలు:** చంద్రయాన్ 3 విజయవంతంగా అయిన సందర్భంగా భారత కీర్తిపతాకాన్ని అందించిన ఇస్రో శాస్త్రవేత్తలకు మాజీ ఎంఎల్ఏ ఎస్సీ వీనాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచదేశాలు మొత్తం భారతదేశం వైపు చూసేలా చేసిన ఇస్రో శాస్త్రవేత్తల కృషి ఎంతో అభినందనీయం అన్నారు.

## జయజయహో భారత్



శ్రీకాళహస్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త : చంద్రుని దక్షిణ ధృవంపై చంద్రయాన్ 3 విక్రమ్ ల్యాండర్‌ను విజయవంతంగా ల్యాండింగ్ చేసినందుకు ఇస్రో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు ఇస్రోకు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అద్భుతమైన చంద్రయాన్ ల్యాండింగ్ ఫీట్‌ను సాధించిన మొదటి దేశంగా భారతదేశం నిలిచిందని భారతదేశ అంతరిక్ష పరిశోధన కార్యక్రమాన్ని చంద్రునిపైకి మరియు వెలుపలకు తీసుకెళ్ళాలనే వారి అచంచమైన స్ఫూర్తిని మరియు సంకల్పాన్ని ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, యువత పాల్గొన్నారు.

## చంద్రయాన్ సక్సెస్‌పై సంబరాలు



నగరి, ఆగస్టు 23 ప్రభాతవార్త: చంద్రయాన్ విజయవంతం కావడంపై నాయకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల వారు సంబరాలు చేసుకు న్నారు. టవర్‌క్లాక్ సెంటర్‌లో టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. జాతీయ పతాకాన్ని చూపిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. చంద్రునిపై భారత జెండా ఎగురుతోందన్నారు. విజయవంతం చేయడానికి పాటుపడిన ప్రతి ఒక్కరికి గౌరవ వందనం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కౌన్సిలర్లు, కో-ఆప్షన్‌సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి గిరిజనుడు మృతి!

కోట, ఆగస్టు 23 ప్రభాతవార్త : కోట మండలం నెల్లూరుప్ప కొత్తపాలెంకు చెందిన గిరిజనుడు గడ్డం సిద్ధయ్య (45) బుధవారం పెన్నక్క చెరువులోకి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు గుంటలో పడి మృతిచెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కు మరణించడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ పుల్లారావు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాలిరెడ్డిపాలెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకొస్తా : నేదురుమల్లి

వెంకటగిరి, ఆగస్టు 23, ప్రభాతవార్త: చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి పట్టణం 21వ వార్డు వేలంపాళెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. చేనేతలో రాష్ట్రపతి అవార్డు పొందిన చీరాలరెడ్డి తదితరులు రామ్‌కుమార్‌రెడ్డిని కలిసి సత్కరించారు. చేనేత పరిశ్రమకు గత వైభవం వస్తుందని తెలిపారు. వెంకటగిరి చేనేత పరిశ్రమకు దేశంలోనే ఒక గుర్తింపు ఉందన్నారు. స్మశానానికి దారి వసతి కల్పించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఉమామహేశ్వరి, కమిషనర్ వెంకటరామయ్య, వైసీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి హరికృష్ణ, కౌన్సిలర్లు ఢిల్లీ బాబు, ధనియాల రాధా, సుబ్బారావు, వహీదా, కృష్ణమూర్తి, నాయకులు మురళీకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం గ్రామంలో నూతన వధూవరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెళ్ళి కానుకను అందజేస్తున్న సి.మల్లవరం గ్రామపంచాయతీ సర్పంచ్ మొక్కల భారతి వైకాపానేత మొక్కల తిమ్మారెడ్డి తదితరులు. ప్రభాతవార్త, తిరుపతి రూరల్